జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :331 పేజీలు 8 వెల : 5 మంగళవారం 19 ఆగష్టు 2025






# అమరావతిలో యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు

- 29 గ్రామ పంచాయతీల్లో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాలు
- అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెన
- సివరేజ్ వాటర్ ట్రీటెమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 411 కోట్లు
- విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెరో వంద ఎకరాలు
- మంగళగిరిలో 78.01 ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్
- చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం

అమరావతి: రాజధాని అమరావతిలో చేపట్టిన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసేలా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలను పూర్తిచేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ- సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. రాజధాని పరిధిలోని 29 గ్రామ పంచాయతీల్లో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయించారు. ఆయా గ్రామాల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద పనులు చేపట్టేందుకు అథారిటీ- ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ- లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధ్రువీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. రాజధానిలో సివరేజ్ వాటర్ ట్రీటెమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 411 కోట్లు-, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు- చేసేందుకు అథారిటీ- అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ- అంగీకరించింది. మంగళగిరిలో 78.01 ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్ ఏర్పాటు- కోసం భూ సమీకరణ చేయాలని సీఆర్డీఏ నిర్ణయించింది. దాదాపు రూ.5వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఈ పార్క్ ద్వారా 20వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు మంత్రి నారాయణ వెల్లడించారు.



# భారీ వర్షాలతో
## పొంగిపొర్లుతున్నవాగులు,వంకలు

- నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం ..గేట్లు ఎత్తివేత
- మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు
- ములుగు ఏజెన్సీలో భారీ వర్షాలు..నిండిన లక్నవరం చెరువు
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక
- వనదుర్గామాత ఆలయం చుట్టూ మంజీరా ప్రవాహం

హైదరాబాద్: భారీ వర్షాలతకు తోడు ఎగవ నుంచి వస్తున్న వరదతో నిజామబాద్ జిల్లాలోని శ్రీరామ్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1088 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 72.23 టీ-ఎంసీలుగా నమోదైంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద జగిత్యాల జిల్లా వాసులు గల్లంతయ్యారు. వీరు మహారాష్ట్రకు వెళ్లి తిరిగివస్తుండగా.. కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు గల్లంతవగా.. ఓ బాలుడి ఆచూకీ లభ్యమైంది. మిగతా వారికోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను హసీనా, సమీనా, అఫ్రీన్‌గా గుర్తించారు. ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో ఎడతెరిపి లేకుండా వాన దంచికొడుతోంది. కుండపోత వర్షంతో రోడ్లపై వరద పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. మంగపేటలో 19 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

పలు కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు చేరింది. వెంకటాపురం శివాలయం వీధిలో రోడ్లు జలమయమయ్యాయి. మంగపేటలో పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

# రాధాకృష్ణన్‌కు లోకేశ్ అభినందనలు

న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్ ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. దిల్లీ పర్యటనలో ఉన్న లోకేశ్.. కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలతో కలిసి ఆయన్ను కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు రాధాకృష్ణన్‌కు లోకేశ్ అభినందనలు తెలిపారు. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ఖరారైన నేపథ్యంలో ఆయన గురించి వార్తలు గూగుల్ ట్రెండ్స్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి.



# తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

**శంకుస్థాపన చేసిన టిటిడి ఛైర్మన్**

తిరుపతి: జిల్లాలోని తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు భూమిపూజ చేశారు.

అంతకుముందు ఆయన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం ఆలయం, నూతన పుష్కరిణి నిర్మాణానికి ఛైర్మన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతవరణంలో కొలువైన సిద్ధేశ్వరాలయ జీర్ణోద్ధరణ చేపట్టమన్నారు. ఆలయం శిథిలావస్థలో ఉన్నట్లు- చంద్రగిరి ఎమ్మెల్యే నాని టిటిడి దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.





# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన
- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్:సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు. బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు.

ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.



2వ

# వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి

- నెక్స్ట్ జరేషన్ రిఫార్మ్స్‌పై మోదీ దృష్టి
- అత్యవసరంగా పలువురు మంత్రులతో సమావేశం
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మోదీ

# వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి



న్యూఢిల్లీ: వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఇండియా నెక్స్ జనరేషన్ రిఫామ్స్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, గవర్నన్స్ పటిష్టత దిశగా వ్యూహాత్మక విధానాల రూపకల్పను ఉద్దేశించి ఈ సమావేశం నిర్వహించారు. ఈజీ ఆఫ్ లివింగ్, ఈజీ ఆప్ డూయింగ్ బిజినెస్, సర్వతోముఖాభివృద్ధి దిశగా వివిధ రంగాల్లో వేగవంతమైన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని మోడీ వివరాలు వెల్లడించారు. నెక్స్ట్ జనరేషన్ రిఫామ్స్ కోసం రోడ్‌మ్యాప్ తెచ్చేందుకు జరిపిన సమావేశానికి అధ్యక్షత వహించానని, అన్నిరంగాల్లోనూ వేగవంతమైన సంస్కరణలు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న నేపథ్యంలో మోదీ సమావేశం ప్రాధాన్యత సంచరిచుకుంది. అమెరికాతో వాణిజ్య సంబధాల్లో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలు పెంచుకునేందురు భారత్ ప్రయత్నిస్తున్న క్రమంలో కూడా ఈ సమావేశానికి ప్రాధాన్యతం ఏర్పడింది.

**ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ**

న్యూఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధాని తో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్‌ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

**ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ**

న్యూఢిల్లీ: మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

**మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్**

ట్రంప్‌తో చర్చల వివరాలు పంచుకున్న అధ్యక్షుడు

న్యూఢిల్లీ: అనూహ్యంగా మరోమారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్‌తో చర్చల వివరాలను చర్చించారు. సోమవారం పుతిన్ మోడీకి ఫోన్ చేసి మాట్లాడడం విశేషం. రష్యా అధ్యక్షుడు పుతిన్ను ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

డొనాల్డ్ ట్రంప్ తో అలాస్కా భేటీ-కి సంబంధించిన వివరాలను పంచుకున్నందుకు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని భారత్ మొదటినుంచి పిలుపునిస్తోంది. ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తాం అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరునేతలు ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు పీఎంవో వెల్లడించింది.

# అగ్రివర్సిటీ కళాశాలల్లో 15 శాతం సీట్లు



తెలంగాణ: 2025-26 విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ (అగ్రి), బీటెక్ (ఫుడ్‌టెక్నాలజీ) కోర్సులలో 15 శాతం సీట్లను వారికి ప్రత్యేక కోటా కింద కేటాయించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వ్యవసాయ కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఈ ప్రత్యేక కోటాకు ఎవరు అర్హులనే దానిపై విశ్వవిద్యాలయం ఆదివారం మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థులు 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తమ విద్యాభ్యాసంలో కనీసం నాలుగేళ్లు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉండాలి. ఇది ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంతో పాటు, నిజమైన అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడానికి దోహదపడుతుంది.

విద్యార్థి లేదా వారి తల్లిదండ్రులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండాలి. ఒకవేళ జాబ్‌కార్డు లేకపోతే, కుటుంబం ఎకరం లోపు భూమిని కలిగిఉండాలి. ఈ నిబంధన తక్కువ ఆదాయ వర్గాల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తుంది. విద్యార్థి లేదా వారి తల్లిదం డ్రులు, తాతల పేరిట ఎలాంటి వ్యవసాయ భూమి ఉండరాదు. ఇది కేవలం వ్యవసాయ కూలీల పిల్లలకు మాత్రమే ఈ అవకా శం కల్పించాలనే విశ్వవిద్యాలయం లక్ష్యాన్ని స్పష్టం చేస్తుంది. ఈ నిబంధనల అమలు ద్వారా, నిజమైన రైతుకూలీల పిల్లలకు వ్యవసాయ సంబంధిత కోర్సులలో ప్రవేశం లభిస్తుం దని, వారు వ్యవసాయ రంగంలో నైపుణ్యం సాధించి భవిష్యత్తులో దేశాభివృ ద్ధికి తోడ్పడతారని విశ్వవిద్యాలయం ఆశాభావం వ్యక్తం చేసింది.

**బీటెక్ తరగతుల ప్రారంభ గడువు పొడిగింపు**

గతంలో ఆగస్టు 14గా ఉన్న గడువును ఇప్పుడు సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఈ నిర్ణయం విద్యార్థులకు, కళాశాలలకు మరింత వెసులుబాటు కల్పించనుంది. తెలంగాణలో ఎంసెట్ కౌన్సెలింగ్ చివరి దశ ముగియడంతో.. చాలా ఇంజనీరింగ్ కళాశాలలు సోమవారం నుంచి, మరికొన్ని కళాశాలలు ఆగస్టు 25 నుంచి ఓరియంటేషన్ కార్యక్రమాలను ప్రారంభించనున్నాయి. ఇది విద్యార్థులు తమ కోర్సులకు అలవాటు పడటానికి సహాయపడుతుంది. బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులో ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు చెరి సగం సీట్లు కేటాయిస్తారు. ఇప్పటివరకు ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఎంపీసీ విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయించారు. బీఫార్మసీ కళాశా లలకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంకా అనుమతు లు ఇవ్వలేదు. ఈ అనుమతులు వచ్చాకే బయోటెక్నాలజీ, బీఫార్మసీ సీట్లను భర్తీ చేయనున్నారు. అందువల్ల, అనేక కళాశాలలు బయోటెక్నాలజీ విద్యార్థులకు తరగతుల ప్రారంభ తేదీని తర్వాత తెలియజేస్తామని ప్రకటిస్తున్నాయి. బీటెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు తమ బ్రాంచీలను మార్చు కోవడానికి ఆగస్టు 18, 19వ తేదీలలో అంతర్గత స్లైడింగ్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ జరుగుతుంది. బ్రాంచ్ మార్చుకున్న విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని ఎంసెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. వీరికి ఆగస్టు 22 లోపు సీట్లు కేటాయించబడతాయన్నారు.

## ఎట్టకేలకు రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్..!

తెలంగాణ: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రైల్వే క్రాసింగ్ గేట్ల వల్ల సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రైల్వే లైన్లు ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు సర్వసాధా రణం. రవాణాకు, ప్రజల రాకపోకలకు ఇవి ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రస్తుతం రైల్వే అధికారులు అక్కడక్కడా ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నప్పటికీ.. ఇంకా చాలా చోట్ల నిర్మాణా లు అవసరం ఉన్నాయి. అలాంటి ప్రాం తాల్లో ఒకటి ఖమ్మం జిల్లాలోని చింతకాని మండ లం, రామకృష్ణాపురం గ్రామం. ఈ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతులు, తమ పొలాలకు వెళ్లాల న్నా, ఇతర పనుల కోసం వెళ్లాలన్నా తరచుగా రైల్వే గేట్లు మూసి ఉండడం వల్ల తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. రామకృష్ణాపురం సమీపంలోని 107వ రైలు క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం స్థానిక ప్రజలు, నాయ కులు ఎప్పటి నుంచో కృషి చేస్తున్నారు. ఈ సమస్యను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లారు. ఆగస్టు 7న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశా రు. ఆ లేఖలో.. రైల్వే గేటు తరచూ మూసివే యడం వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. ఈ అభ్యర్థనపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు. ఎంపీ రవిచంద్రకు తిరిగి లేఖ రాస్తూ.. ఈ బ్రిడ్జి నిర్మాణం అంశం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలిపారు. ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని రైల్వే ఉన్నతాధికారు లను ఆదేశించామని ఆయన ఎంపీకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలాలకు ఆన్‌లైన్ వేలం..



హైదరాబాద్: హైదరాబాద్‌లోని స్థిరాస్తి మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం తన భూములను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించడానికి సిద్ధమైంది. ఈ వేలం ప్రక్రియ ద్వారా ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. తొలి దశలో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్ జిల్లాల పరిధిలోని ప్రభుత్వ స్థలాలను విక్రయి ంచనున్నారు. ఈ బాధ్యతను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించారు. ఈ వేలంలో ఆఫ్‌సెట్ ధర చదరపు గజానికి సగటున రూ. 25,000 - రూ. 35,000 వరకు నిర్ణయించే అవకాశం ఉంది. అయితే, కోకాపేట, పుప్పాలగూడ వంటి అత్యంత విలువైన ప్రాంతాల్లో ఈ ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. గతంలో కోకాపేట నియోపోలి స్‌లో జరిగిన వేలంలో ఒక చదరపు గజం ఏకంగా రూ. 1 లక్ష వరకు ధర పలికింది. ఎకరా భూమిని రూ. 100 కోట్లకు కొనుగోలు చేశారు. ఇప్పుడు, కోకాపేట్‌లోని సర్వే నంబర్ 144లో ప్రభుత్వానికి చెందిన 8,591 చదరపు గజాల స్థలాన్ని, అలాగే సర్వే నంబర్ 146లో 1400 చదరపు గజాల స్థలాన్ని ఈ-వేలం వేయడానికి సిద్ధమైంది. ఒకటి రెండు రోజుల్లో దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియలో ఇది తొలిసారి కాదు. గతంలో హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలాలను వేలం వేయగా మంచి స్పందన లభించింది. అదేవిధంగా, ఇటీవల తొర్రూరులో జరిగిన ప్లాట్ల ఈ-వేలంలో అంచనా ధర కంటే మూడు రెట్లు అధికంగా ధరలు పలికాయి. ముఖ్యంగా కార్నర్ ప్లాట్లకు అధిక డిమాండ్ వచ్చింది. ప్రస్తుతం వేలం వేయబోతున్న కొన్ని ప్లాట్లు అక్రమార్కుల చెరలో ఉన్నాయి. ఈ భూములకు నకిలీ పత్రాలు సృష్టించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఆన్‌లైన్ వేలం ప్రక్రియ ద్వారా అక్రమాలను అరికట్టవచ్చని, ప్రభుత్వ భూములను రక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ వేలం ద్వారా వచ్చిన నిధులను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నారు.

# జైలు నుంచి విడుదలైన 24 గంటల్లోనే చోరీ

హైదరాబాద్: చిక్కడపల్లిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వివేక్ నగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో దొంగతనం చేసిన కర్ణాటకకు చెందిన బ్రూస్లీ, ఖమ్మం జిల్లాకు చెందిన సాయికుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 28 తులాల బం గారం స్వాధీనం చేసుకున్నారు. నిందితు లిద్దరిపై గతంలో అనేక కేసులు నమోద య్యాయి. జైలు నుంచి విడుదలైన 24 గంటల్లోనే బ్రూస్లీ ఈ చోరీకి పాల్పడ్డాడు.

హైదరాబాద్ చిక్కడపల్లిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు కేవలం 48 గంట ల్లోనే ఛేదించారు. వివేక్ నగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి నారాయణ ఇంట్లో ఈ నెల 15 న జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నింది తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 28 తులాల బంగారు ఆభర ణాలు, రూ. 25,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఈ వివరాలను వెల్లడించారు. నారాయణ ఇంట్లో

**సాయికుమార్ బ్రూస్లీ బెయిల్ కోసం కొంత డబ్బు సమకూ ర్చాడు. జైలు నుంచి విడుదలైన 24 గంట ల్లోనే ఈ భారీ చోరీకి పాల్పడ్డాడు. రిటైర్డ్ ఉద్యోగి నారాయణ ఇంట్లోకి చొరబడి బంగారం అపహరించారు. దొంగలించిన సొత్తు నుంచి బ్రూస్లీ కొన్ని బంగారు ఆభరణాలు సాయికుమా ర్‌కు ఇచ్చాడు. నారాయణ గూడలోని సుంద రయ్య పార్క్ వద్ద వీరిద్దరూ కలిసి సొత్తును పంచుకున్నారు. అయితే అప్పటికే నిఘా ఉంటిన పోలీసులు.. వీరిద్దరిని అనుమానాస్పదంగా గుర్తించి విచారించగా.. నేరం అంగీకరించారు.**

దాదాపు 30 తులాల బంగారం, కొంత నగదు అపహరణ కు గురికావడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన క్రైమ్, టాస్క్ ఫోర్స్ బృందాలు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి, నిందితు లను గుర్తించాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు కర్ణాటకకు చెందిన బ్రూస్లీ, మరో నిందితుడు ఖమ్మం జిల్లాకు చెందిన సాయి కుమార్ అని పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు బ్రూస్లీ ఈ నెల 13న మరో చోరీ కేసులో చర్లపల్లి జైలు నుంచి బెయిల్‌పై విడుదల య్యాడు. అదే జైలులో సాయికుమాం్‌తో పరిచయం ఏర్పడింది. నిందితులిద్దరిపై గతంలో అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. బ్రూస్లీపై 67, సాయికుమాం్‌పై 63 కేసులు ఉన్నాయని, వీరిద్దరిపై గతంలో పీడీ యాక్ట్ కూడా నమోదైందని డీసీపీ తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాలను డీసీపీ శిల్పవల్లి అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు ఇంటికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.



**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు గౌడ సంఘం నాయకులు, వనపర్తి ప్రముఖులచే ఘనంగా సన్మానం.**

ఉదయం న్యూస్ వనపర్తి

ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి గౌడ సంఘ నాయకుల ఆహ్వానం మేరకు సర్దార్ పాపన్న గౌడ్ పటానికి ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ .ఈ సందర్భంగా మొన్నటి రోజున పాండిచ్చేరిలో సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ ,సురేష్ గౌడ్, ఆధ్వర్యంలో సతీష్ యాదవ్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్, బహుజన నాయకుడు గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, ఉగ్గ%శీ% తిరుమల్, మధు గౌడ్, ఉపాధ్యాయులు వరప్రసాద్ గౌడ్, ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, కొత్తగోళ్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, యువ కాంగ్రెస్ నాయకులు జంగిడి రవి, రాహుల్, మరియు గౌడ సంఘ నాయకులు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు గౌడ సంఘం నాయకులు, వనపర్తి ప్రముఖులచే ఘనంగా సన్మానం.

ఉదయం న్యూస్ వనపర్తి

ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి గౌడ సంఘ నాయకుల ఆహ్వానం మేరకు సర్దార్ పాపన్న గౌడ్ పటానికి ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ .ఈ సందర్భంగా మొన్నటి రోజున పాండిచ్చేరిలో సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ ,సురేష్ గౌడ్, ఆధ్వర్యంలో సతీష్ యాదవ్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్, బహుజన నాయకుడు గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, ఉగ్గ%శీ% తిరుమల్, మధు గౌడ్, ఉపాధ్యాయులు వరప్రసాద్ గౌడ్, ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, కొత్తగోళ్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, యువ కాంగ్రెస్ నాయకులు జంగిడి రవి, రాహుల్, మరియు గౌడ సంఘ నాయకులు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మైదుకూరు పట్టణం, గ్రామీణ ప్రాంత ప్రజలకు మైదుకూరు పోలీసు విజ్ఞప్తి .

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

మైదుకూరు పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మైదుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రమణ రెడ్డి వర్షాకాలంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నందున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తక్షణమే తమ కార్యాలయానికి తెలియజేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## దారి తప్పుతున్న ఎమ్మెల్యేలు షాక్ ట్రీట్మెంటే సరి !

### కఠిన నిర్ణయాలు తీసుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉన్నా సరే సమస్యలు వస్తాయి. వారిని కంట్రోల్ లో పెట్టేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఉత్త బెదిరింపులతో.. హెచ్చరికలతో వారు తగ్గే అవకాశం ఉండదు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకూ ఇది వర్తిస్తుంది. కొంత మంది ఎమ్మెల్యేలు విజయగర్వమో.. అధికార దర్పమో కానీ.. ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే తప్ప దారికి రారు. దారికి వచ్చినా రాకపోయినా ఇతర ఎమ్మెల్యేలకు ఓ హెచ్చరికలా ఉంటుంది.

**కొంత మంది ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు**

కూటమికి తిరుగులేని మెజార్టీ వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాల వల్ల చాలా మంది ప్రతిపక్ష నేతలు మాట్లాడలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేలు తమకు ఎదురులేదని అనుకుంటున్నారు. ఎక్కువగా వ్యక్తిగత విజయాలతోనే వివాదాస్పదమవుతున్నారు. తాము ఏం చేసినా చెల్లుతుందన్నట్లుగా ఉంటున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యవహారం కలకలం రేపింది. ఆయన తన ఆడియో కాదని.. ఏఐ అని చెబుతున్నారు. కానీ అలాంటి అవకాశం కల్పించింది మాత్రం ఆయనే. ఆయన దూకుడు తనం.. ఎమ్మెల్యే అంటే నియోజకవర్గానికి రాజును అని ఫీల్ కావడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చింది. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే.. ఓ మహిళ వివాదంలో ఇరుక్కున్నారు. ఇలాంటివి బయటకు వస్తే వారి పరువుకే కాదు.. పార్టీకి ఇబ్బందికరంగా మారుతుంది. గౌరవనీయ స్థానంలో ఉన్నప్పుడు వ్యక్తిగత వ్యవహారాలనూ మర్యాదగా ఉండేలా చూసుకోవాల్సి ఉంది.

**పార్టీలో గ్రూపులతో కొంత మంది అరాచకం**

పార్టీలో గ్రూపులు పాటిస్తూ%ౌ% మరికొంత మంది ఎమ్మెల్యేలు అరాచకం సృష్టిస్తున్నారు. క్యాడర్ అందర్నీ కలుపుకుని వెళ్లే ప్రయత్నాలు చేయడం లేదు. గ్రూపులు పాటిస్తూ.. రచ్చ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిని కలుపుకుని వెళ్లే ప్రయత్నం చేయకపోవడంతో.. దగ్గుపాటి ప్రసాద్ పై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. చాలానియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. గత ఎన్నికల్లో చంద్రబాబు కొంత మంది సీనియర్లపై వ్యతిరేకత ఉందని.. ఇతరులకు చాన్స్ ఇచ్చారు. ఇప్పుడు వారు.. పార్టీ సీనియర్లకు.. పార్టీ కోసం కష్టపడిన వారి కోసం కాకుండా.. గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు.

**షాక్ ట్రీట్మెంట్ ఇస్తేనే దారికి !**

పార్టీని ఇబ్బందిపెడుతున్న వారిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇలా ఆగ్రహం వ్యక్తం చేసి సరిపెడితే వారు దారికి రారని.. షాక్ ట్రీట్‌మెంట్లు ఇవ్వాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు కొలికపూడి శ్రీనివాసరావు ఇలాగే చేస్తున్నారు. ఆయన పవర్ ను కట్ చేశారు. ఓ మహిళతో వివాదంలో చిక్కుకున్న సత్యవేడు ఎమ్మెల్యేను సస్పెండ్ చేశారు. ఆయనపై కేసులు కోర్టు కొట్టివేసినా సస్పెన్షన్ మాత్రం ఎత్తివేయలేదు. అక్కడ టీడీపీ ప్రత్యామ్నాయం చూసుకుంది. అలాగే.. ఇప్పుడు రెచ్చిపోతున్న వారికీ.. గట్టి షాక్ ట్రీట్మెంట్ ఇస్తేనే.. ఇతరులు కాస్త జాగ్రత్తపడి దారిలోకి వస్తాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. నారా లోకేష్ ఈ పరిస్థితిని హ్యాండిల్ చేయాల్సి ఉంది.

# వైకాపా ఉద్యమాల వల్లే ఆ కొన్ని పథకాలు అయినా ఇస్తున్నారు

## కడపలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కామెంట్స్..

కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్లనే కూటమి ప్రభుత్వం దిగివచ్చి ఆ కొన్ని సంక్షేమ పథకాలనైనా హరకొరగా అమలు చేస్తుందని వైకాపా కడప కడప జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసే మనల్ని ఎవరూ ఏమీ అనకూడదు అని చెప్పుకుంటున్నారన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ఏదో కొన్ని ఇచ్చి ఊదరగొట్టుకుంటున్నారు. ఈవీఎం మేనేజ్మెంట్తోనే అధికారంలోకి వచ్చిన వీల్లు ఈవీఎం లేకపోతే గెలిచే వాళ్ళే కాదన్నారు.ప్రతిపక్షం ఉండేదే ప్రజలకు మేలు చేసే దానికి అధికార పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ప్రతిపక్ష పార్టీగా ఎప్పుడూ గొంతు విప్పుతూనే ఉంటుందన్నారు .మేం పోరాడిన వళ్ళనే మీరు తల్లికి వందనం కానీ ఫ్రీ బస్సు గానీ ఏదో కొంతమందికి ఇస్తున్నారన్నారు.ఎలక్షన్ల ముందు ఎస్సీ ఎస్టీ బీసీ లకు 50 ఏళ్లకే పెన్షన్ అని ఊదరగొట్టుకున్నావు ఇప్పుడు అది కాస్త పక్కన పెట్టేసావ్ అని ఆయన పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి గారి అధికారంలో ఉన్నప్పుడు విద్యావ్యస్త రూపు రేఖలను ఒక ప్రైవేట్ సంస్థల రూపొందించారన్నారు.ఈ వర్షాల వల్ల చాలామంది పంట నష్టపోయారు ఒక్క రైతులను మీరు ఆదుకున్నారా అని ఆయన ప్రశ్నించారు.కనీసం వాళ్లు పండించిన పంటను మద్దతు ధరతో కొనుక్కునే పాపానా పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి అధికారంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు లో యూరియా పాస్పేట్ వంటివి అందుబాటులో ఉండేవన్నారు.మీరు తెచ్చిన స్త్రీ పథకం ఏదో ఒకటో రెండు బస్సులు పెట్టుకొని ఊదరగొత్తుకుంటున్నారు తప్ప మీరు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.నిన్న మా కడపలో గండి వీరాంజనేయ స్వామి ఆఖరివారం కాబట్టి మహిళలందరూ దర్శనం కోసం ఫ్రీ బస్ ఉంది కదా అని వెళితే అక్కడికి పోతే స్పెషల్ బస్ అని ప్రతి ఒక్కరి మహిళల దగ్గర టికెట్ డబ్బులు రాబడుతున్నారని మహిళలే చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ముందు చెల్లెమ్మ నేను అధికారంలోకి వచ్చిన వెంటనే నెలకు 1500 ఇస్తానని ఎన్నికల ముందు గట్టిగా అన్నావు కదా ఇప్పుడు ఇచ్చింది ఏది అంటూ ఆయన వ్యంగ్యంగా సంధించారు ఇది మోసం కాదా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడం దీనిని ఏమంటారు అని ఆయన ప్రశ్నించారు.

మళ్లీ P4 అన్ని డబ్బులు ఎక్కువ ఉన్న వాళ్ళు వచ్చి దత్తకు తీసుకొందని ఏదో ఒకటి చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నావని హసన్ వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాల గడవక ముందు రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేశావని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశించి ఆయన ఉద్యోగ చేశారు.అప్పు చేసి ఏమైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేస్తున్నావా చంద్రబాబు అని ఆయన ప్రశ్నించారు.

కరెంటు చార్జీలు నీకు ఇష్టం వచ్చినట్టు పెంచుకుంటూ పోతున్నావ్ ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లో ఉందన్నారుమహిళల మీద మీ ఎమ్మెల్యేలు మీ మంత్రులు చాలా

దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.మీ ఎమ్మెల్యేలు కాబట్టి ఎటువంటి చర్యలు తీసుకోకుండా గాలికి వదిలేశావ్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే లే చేస్తుంటే కార్యకర్తలు ప్రశ్న లేదు ఇంకా చెప్పాల్సిన అవసరమే లేకుండా పోతుందన్నారు.దీని ప్రశ్నిస్తుంటే మా కార్యకర్తల మీద అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరికి మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకు ఇంత చర్య ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# మండలంలోని స్థానిక విద్య రంగ సమస్యలను పరిష్కరించాలి.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




బ్రహ్మంగారిమఠం మండలంలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేస్తూ,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంపల్లి అజయ్ మాట్లాడుతూ,బ్రహ్మంగారి మఠంలోని నరసనపల్లి ఎంపీపీ పాఠశాల నందు పోయిన ప్రభుత్వంలో పాఠశాల అభివృద్ధిలో బాగంగా నాడునేడు పనులు ప్రారంభించారు. కొద్దిపాటి పనులు చేసి, ప్రహరీ గోడను కట్టని కారణంగా ఆవరణంలోని వర్షపు నీరు చేరి విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా పరిసరాలు ఉన్నాయి. అదేవిధంగా సోమిరెడ్డి పల్లి ఎంపీపీ పాఠశాల పరిస్థితి కూడా అదే విధంగా సగం పనులు జరిగి మధ్యలోనే పనులు ఆగి అలాగే పాఠశాల నడుస్తూ ఉంది. అదేవిధంగా బాయ్స్ హై స్కూల్ నందు ప్లేస్ టూ' గా ఇంటర్ ను చేర్చడం జరిగింది. ఇంటర్ విద్యార్థులు సంవత్సరం కాలం పాటు పాఠశాలలో ఉన్నాప్పటికి అవసరమైన క్లాస్ రూమ్స్, అధ్యాపకులు లేని కారణంగా బయటికి వెళ్లడం జరిగింది . కావున పూర్తి కాని ఇంటర్ బిల్డింగ్ ను పూర్తిచేసి తగిన సౌకర్యాలు కల్పించి, వచ్చే సంవత్సరం విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలి. అదే విధంగా మన మండలంలో చాలా మంది విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫామ్ పూర్తి స్థాయిలో అందలేదు. అడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యి ఇన్ని రోజులు అయిన ఇంకా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ అందపోవడం బాధాకరం, వీలైనంత తొందరగా విద్యార్థులకు అందించాలిని, అదే విధంగా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డులు విద్యార్థి సంఘాలను పాఠశాలల ఆవరణంలోనికి రాకూడదు అంటూ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కులకు విరుద్ధమైన ఉత్తర్వులను రద్దు చేయాలని, విద్యార్థుల హక్కులకు నష్టం కలిగే విధంగా ఉన్నాయనీ, కావున ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా పరిష్కరించాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అరవింద్ ,రాజశేఖర్ ఉపాధ్యక్షుడు రమేష్ లు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖ వారి హెచ్చరిక

### వర్షాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు

వికడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

వర్షపు వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడకండని ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పీ పుల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకండి.ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడండి.వర్షాకాలంలో ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచకండి.ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు. వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి.వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు.తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి.ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి.


వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు.

విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్లు, టెంట్లు వేశాకూడదుపిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఆడకూడదు.

వర్షాకాలంలో ఇంటి లోపలికి వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోండి.ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోండి.తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దు.వర్షాకాలంలో మోటార్ వాడకం తగ్గించాలి.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ 1912 నంబర్‌కి కాల్ చేయండి.

## పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలకు పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకంపై నిర్వహించిన ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణ సేవలకు (స్త్రీశక్తి పథకం) అన్ని ప్రాంతాల్లో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని పార్టీ విభాగాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. దీనిపై సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. ప్రజల్లో పథకాలపై పెరుగుతున్న విశ్వాసం ప్రభుత్వానికి మరింత మేలు చేస్తుందని అన్నారు.

**వైసీపీ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం**

వైసీపీ, అనుబంధ మీడియా ఉచిత బస్సు పథకం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందని పార్టీ వర్గాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చాయి. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు.. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నేతలకు సూచించారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకం అవ్వడం ద్వారానే ప్రభుత్వ పథకాలకు విశ్వసనీయత పెరుగుతుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ఖరీఫ్ పంటల భీమా నమోదు చేసుకోండి.

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

మైదుకూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలైన బ్రహ్మంగారిమఠం దువ్వూరు చాపాడు కాజీపేట మైదుకూరు మండలాలకు సంబంధించిన రైతన్నలందరికీ తెలియజేయడమేమనగా ఖరీఫ్ పంటల బీమా నమోదు చేసుకొనుటకు ఆగస్టు 31 వ తేదీ వరకు గడువు పొడిగించినారని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సోమవారంతెలిపారు. కావున రైతులందరూ గమనించి సాగుచేసిన పంటలు పసుపు,ఉల్లి,కంది, వరి, మినుము, జొన్న, మొదలగు పంటలకు బీమా చేసుకునే అవకాశము ఉంది కావున రైతన్నలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని మైదుకూరు నియోజకవర్గం వ్యవసాయ అధికారి తో పాటు ఆయా మండలాల మండల వ్యవసాయ అధికారులు కోరారు. మీ మీ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రం లో ఉన్న వి ఏ ఏ, వీహెచ్ఎ, ఎంపీఈవో లను సంప్రదించి పంట వేసినట్టు పంట ధ్రువీకరణ పత్రం పొంది మీ దగ్గరలో ఉన్న మీసేవ లో పట్టాదారు పాసు బుక్,ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకంతో నమోదు చేసుకోవాలని ఆరు రైతులకు పిలుపునిచ్చారు. ఎకరా కు డబ్బులుపసుపు – 180 కంది – 36జొన్నలు – 38మినుములు – 38ఉల్లి – 90వరి – 84 వంతున చెల్లించి మీ పేరు పైన రసీదు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# విశ్వబ్రాహ్మణ కులానికి నారా లోకేష్ సంజాయిషీ ఇవ్వాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కడియం సూరిబాబు నేషనలిస్ట్ జనశక్తి పార్టీ %చీజీ% ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు సౌత్ ఇండియా కోఆర్డినేటర్ గత కొన్ని రోజులు క్రితం జరిగిన చేనేత దినోత్సవం సభలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు రెండు కుల వృత్తులు ఉన్నాయని ఒకటి చేనేత, రెండు స్వర్ణకార వృత్తి అని మాట్లాడారు. ఇది చాలా శోచనీయం. కుల వృత్తి అన్నది పుట్టుకతో, వంశ పారంపర్యంగా సంక్రమించే హక్కు. స్వర్ణకార వృత్తి విశ్వబ్రాహ్మణ కుల వృత్తి. గౌరవ మంత్రివర్యులు అవగాహన లేకుండా మాట్లాడి విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కులస్థుల మనోభావాలను దెబ్బ తీసారు. ఇప్పటికే వృత్తి పరంగా ఎదురవుతున్న ఒడిదుడుకులు, ఇబ్బందులకు తోడు ఇలాంటి ప్రకటనలు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులస్థుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీస్తాయి. విశ్వబ్రాహ్మణ కులస్థులు సాంప్రదాయక స్వర్ణకార, వడ్రంగి,కమ్మరం,కంచరం, శిల్పకార అనే ఐదు వృత్తులలో అనాదిగా వేల సంవత్సరాల నుండి ఆ వృత్తులు పైనే ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. వారికి ఏమాత్రం ప్రభుత్వం సహాయ సహకారాలు లేకపోగా తిరిగి ఇలాంటి ప్రకటనలు చాలా దుర్మార్గం. చేనేత కార్మికులు బంగారు పని చేస్తే చెయ్య వచ్చు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ పని అయినా చేసుకోవచ్చు. ఆ పని చేసినంత మాత్రాన అది వారి కులవృత్తి కాబోదు. బ్రతుకు తెరువు మాత్రమే కాగలదు. ఎవరి మెప్పుకోసమో నోరులేని సాధుజీవుల వంటి విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కులస్థులకు నష్టం కలిగేలా ప్రకటనలు చెయ్యడం వారికి ద్రోహం చెయ్యడమే. ఈ ప్రకటన విషయంలో విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కులానికి, ప్రత్యేకించి ఆ కులంలో స్వర్ణవృత్తి ఆధారంగా జీవిస్తున్నవారికి గౌరవ నారా లోకేష్ గారు సంజాయిషీ ఇవ్వాలి. తక్షణమే స్వర్ణకార కార్పొరేషన్ పాలక మండలి చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను విశ్వబ్రాహ్మణ కులస్తులకు మాత్రమే కేటాయించి నియామకం చెయ్యాలి. కనీసం 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి. అప్పుడు మాత్రమే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ స్వర్ణకార కులస్తులపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి బహిర్గతం అవుతుంది. లేదంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 20 లక్షలుపైగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 50 లక్షల మంది జనాభా ఉన్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులస్థులు ఉద్యమ బాట పడతారు. దేశంలో సాంప్రదాయ వృత్తుల మనుగడ, అభివృద్ధి కోసం ప్రత్యేక నినాదంతో ముందుకు సాగే మా నేషనలిస్ట్ జనశక్తి పార్టీ %చీజీ% విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజానికి పూర్తి మద్దతు ఇస్తుందని తెలియ చేస్తున్నాము. త్వరలోనే మిమ్ములను కలిసే అవకాశం ఇవ్వాలని కోరుచున్నాము. వారి వృత్తులపట్ల, వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వివరించి, తెలియ చేస్తామని, పూర్తి వివరాలు మా పార్టీ లేఖ ద్వారా తెలియ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాము.

# మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐల కు సూచించారు.

బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు

సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలిఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ రికార్డ్స్,సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.

పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

విపిఓ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.

సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.

పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి, దుబ్బాక సిఐ శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ కిరణ్, మిరుదొడ్డి ఎస్ఐ సమత, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల కాలనీలలో నివాసం ఉన్న ప్రతి ఇంటికి డోర్ నెంబర్లువేయాలి

**పేదల కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పనలో మున్సిపల్ అధికారుల వైఫల్యం.**

**రిపేదల కాలనీల సమస్యల పరిష్కారం కై మున్సిపల్ కార్యాలయం వద్దCPM ధర్నా.**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



2025 ఆగస్టు18 వ తేదీ నాడు భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పేదలు నివాసమున్న కాలనీలలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్కెట్ యార్డు వద్ద నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్ మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాలైన సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, జ్యోతి బస్ కాలనీ మరియు తదితర కాలనీలు ఏర్పడక మునుపు ఆ ప్రాంతాలన్నీ నివాసానికి యోగ్యం కాకుండా ఉండి రాళ్లరప్పలు,కొండతిప్పలు,విష సర్పాలు సంచరిస్తున్న అడవిని తలపిస్తున్న ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలందరూ గుడిసెలు వేసుకొని అక్కడే స్థిరనివాసాలు ఉంటూ కూలీనాలీ చేసుకుని దాదాపు 25సంవత్సరాల పైబడిఅసౌకర్యాల నడుమ మౌలిక వసతులు లేకున్నప్పటికీ అనేక ఇబ్బందులను ఎదుర్కొనొచ్చు జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం బద్వేలు పట్టణం దినదినాభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో సదరు కాలనీలలో కూడా నివాసాలు ఉండే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నప్పటికీ మున్సిపాలిటీ నుంచి నూతనంగా నిర్మించుకొని కాపురాలు ఉంటున్న ఇండ్లకు మున్సిపాలిటీ ద్వారా ఇంటి డోర్ నెంబర్లు వేసి పన్నులు వేయకపోవడంతో కరెంటు మీటర్లు కావాలన్నా, గృహ నిర్మాణ శాఖ ద్వారా పక్కా బిల్డింగులు పొందాలన్నా తదితర ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలన్నా అనేక ఇబ్బందులను ఎదుర్కొనుచున్నారు. శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీలకు బ్రహ్మ సాగర్ మంచినీటి పైపులైను వేయకపోవడంతో మంచినీరు కొరకు అనేక అవస్థలు పడుతున్నారని, నివాసమున్న వారందరికీ 200/- రూపాయలకే బ్రహ్మ సాగర్ మంచినీటి కుళాయి కనెక్షన్ మ0జురుచేయాలనిపెరుగుతున్న పట్టణ జనాభా, విస్తీర్ణం దృష్ట్యా పట్టణ జనాభా కు మెరుగైన పారిశుధ్య సేవలు అందించుటకు అవసరమైన చర్యలను చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో వెలగని వీధి దీపాలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని, పేదలు నివసించే కాలనీలలో రోడ్లకు అడ్డంగా మొలచిన కంపచెట్లను తొలగించాలని,మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వార్డులలో మురుగునీటి పారుదల కొరకు సమగ్రమైన శాశ్వతమైన ప్లాన్ రూపొందించి కాలువల నిర్మాణం చేపట్టాలి. రానున్న వర్షాకాలా దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పూడికతీత పనులు చేయుటకు అవసరమైన చర్యలను చేపట్టాలని తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన కమిషనర్ ఒక వారం రోజుల్లోపు కాలనీలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తానని తెలియజేశారు. కమిషనర్ గారు తెలిపిన విధంగా వారం రోజుల్లో సమస్యలు పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణకార్యదర్శి %ని%. శ్రీనివాసులు కమిటీ సభ్యులు ముడియం చిన్ని,షేక్ మస్తాన్ షరీఫ్, పసుపుల మోక్షమ్మ,సగిలి రాయప్ప, ఖైరున్ బీ,శాఖా కార్యదర్శులు షేక్ మస్తాన్ బీ,మూరా ప్రసాద్, బాలమ్మా. కొండయ్య పార్టీ కార్యకర్తలు గంపసుబ్బరాయుడు ,వెంకటేశ్వర్లు. పాతిమ, చంద్రకళ బాల స్వామీ, మాదవి,తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కేసరి సముద్రానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**

బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి....

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున గత కొద్ది రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు కేసరి సముద్రం వరద ఉధృతం కావడంతో ఎండబెట్ల మీదుగా వెళ్లే ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి వరదను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టి నాగర్ కర్నూల్ నుంచి ఎండబెట్ల వరకు నిర్మాణం జరిగిందని అది ఎండబెట్ల వరకు వచ్చే వరకు ప్రభుత్వం మారడంతో ప్రస్తుతం నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి ఉండడంతో గత సంవత్సరం కూడా వరద ఇదేవిధంగా ఉధృతంగా పోతే బీసీ సంఘాల నుండి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు.

అయినా ఇంతవరకు ఈ బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. దీనివలన గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు కా నివండి. వ్యాధిగ్రస్తులు డాక్టర్లకు చూయించుకోవడానికి రావడానికి. చిరు వ్యాపారస్తులకు నాగర్ కర్నూల్ కు ఎండబెట్ల మీదుగా రావడానికి పోవడానికి అలాగే ఈ ట్యాంక్ బండ్ మీదుగా జడ్చర్ల మరియు తాడూరు మీదుగా కల్వకుర్తి ఇలాంటి ప్రాంతాలకు వెళ్ళటానికి ఇబ్బందికరంగా మారిందని అన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని ప్రయాణికులకు ఇలాంటి ఆటంకం లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు వివిధ గ్రామాల, ప్రాంతాల ప్రయాణికులు ఉన్నారు.

# అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఎంపికయ్యారు

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ కమిటీ ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్?ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఖరారు చేసేందుకు ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో బీజేపీ పార్లమెంటరీ కమిటీ సమావేశమైంది. ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్, పార్లమెంటరీ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని అభ్యర్థి ఎంపికపై చర్చించారు. అనంతరం ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్?గా పని చేస్తోన్న సీపీ రాధాకృష్ణన్ పేరును ఫిక్స్ చేశారు. అనంతరం ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అఫిషియల్?గా ప్రకటించారు. సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్?గా పని చేస్తున్నారు. గతంలో ఈయన తెలంగాణ, జార?ండ్ గవర్నర్?గా కూడా పని చేశారు. సీపీ రాధాకృష్ణన్? స్వస్థలం తమిళనాడు 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలతో పాటు, సౌత్?లో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా బీజేపీ సీపీ రాధాకృష్ణన్ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

# అర్జీ దారుల సమస్యలను సంతృప్తి స్థాయి లో పరిష్కారానికి చర్యలు చేపట్టండి:

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలలో పరిష్కారంలో అర్జీదారులు సంతృప్తి స్థాయిలో పరిష్కారం ఉండేలా చర్యలు చేపట్టాలని త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత తో నిర్వహిస్తున్నదన్నారు. పి జి ఆర్ ఎస్ లో అందిన పరిష్కారం లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..1) కాశినాయన మండలం రెడ్డి కొట్టాలకు చెందిన శ్రీమతి పి సుబ్బలక్ష్మమ్మ కంద్రాసుపల్లెకు చెందిన రమా మరియు సోదరులు తన ఆస్తి అయిన ఇల్లు, రెడ్డి మాను వద్ద 1.80 భూమి, కేశాపురం వద్ద 1.00 ఎకరా భూమి మరియు ఇంటి వద్ద 0.90 సెంట్లు స్థలమును ఆక్రమించి ఉన్నారని వారి నుండి తన స్థలము, ఆస్తి విడిపించి న్యాయం చేయాలని పరిష్కార వేదిక నందు అర్జీని సమర్పించారు. 2) కడప చెమ్ముమియాపేట కు చెందిన ఎస్ ఖలీల్ భాష వారికి విచారణ చేయకుండానే వికలాంగుల పెన్షన్ రద్దు చేశారని తనకు తిరిగి పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ అర్జీని సమర్పించారు. 3) మైదుకూరు మండలం బొంద్లవరం గ్రామానికి చెందిన కె నాగ మునయ్య తన భూమిలో ఫోర్జరీ పత్రాలతో ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ తొలగించుట కొరకు ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. 4) జమ్మలమడుగు బొమ్మేపల్లి గ్రామానికి చెందిన ఎం రెడ్డప్ప నాయక్ తనకు తల్లికి వందనం పథకం మంజూరు చేయగలరని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. 5) తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన బి చంద్రశేఖర్ రెడ్డి వీరి గ్రామంలోని 4వ రేషన్ షాప్ ను రద్దు చేసే 3వ షాపు కు ఇంచార్జి ఇవ్వవలసినదిగా కోరుతూ అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ,డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ఫార్మ్ ల వ్యర్థాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. జిల్లా ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యమని పౌల్ట్రీ ఫార్మ్ ల నుండి వచ్చే వ్యర్థాలు మరియు చనిపోయిన కోళ్లను ఎక్కడపడితే అక్కడ పారేయడం మూలంగా పరిసరాలు అపరిశుభ్రమై ఈగలు, దోమలు ఇతర కీటకాలు వ్యాపించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, పొల్యూషన్ కంట్రోల్ తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటుచేసి ఆ కమిటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని పౌల్ట్రీ ఫామ్ లను పర్యవేక్షిస్తూ పౌల్ట్రీ వేస్ట్ మరియు చనిపోయిన కోళ్లను నిబంధనల ప్రకారం పూడ్చి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే వాటి ఎఫెక్ట్ వలన ఇబ్బంది పడుతున్న గ్రామాలలో సాధారణ పరిస్థితిలో వచ్చేలా ఆయా పౌల్ట్రీ ఫార్మ్ ల యజమాన్యంలకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మటన్ షాపులు, చికెన్ షాపులు, చేపల దుఖానాల ద్వారా వచ్చే వ్యర్థాలు కూడా సరియైన పద్ధతిలో డిస్పోజల్ అయ్యేలా ఆయా షాపుల యాజమాన్యాల ద్వారా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లా పశుసంవర్ధక అధికారి నాగపూర్ణ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న న్యూ గౌతమ్ విద్యానికేతన్ స్కూల్ గుర్తింపు ని రద్దు చెయ్యాలి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



కర్నూలు జిల్లా గూడూరు మండలం . నాగలాపురం గ్రామం లో ఉన్న న్యూ గౌతమ్ స్కూల్ యాజమాన్యం గుర్తింపు ని రద్దు చెయ్యాలని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు డిమాండ్ చేశారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈరోజు భారి వర్షాలు పడుతున్నవి అని ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ లకు సెలవు ప్రకటించింది,అందులో భాగంగా కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా లో ఉన్న అన్ని ప్రైవేట్ మరియు గవర్నమెంట్ స్కూల్స్ ని సెలవు ప్రకటించడం జరిగింది. కానీ నాగలాపురం గ్రామంలో ఉన్న న్యూ గౌతమ్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ప్రమాదం అని తెలిసిన కూడా స్కూల్ రన్ చెయ్యడం జరిగింది, విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా??? లేక గూడూరు ఎంఈఓ బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు,జిల్లా విద్యాశాఖ అధికారి సెలువు ప్రకటించిన కూడా ఈ స్కూల్ రన్ చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై గూడూరు ఎంఈఓ పై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నించారు, ఇప్పటికి అయినా జిల్లా విద్య శాఖ అధికారి స్పందించి న్యూ గౌతమ్ స్కూల్ యాజమాన్యం యొక్క గుర్తింపు ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# శ్రీ ఈరన్న స్వామి వారిని దర్శించు కున్న జనసేన నాయకులు

## చిరంజీవి జన్మదిన వేడుకలు

**కౌతాళం ఉదయం న్యూస్ :**



ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ తొల్ల మంజునాథ్ స్వామి వారిని దర్శించు కున్నారు. చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన సందర్భంగా సోమవారం ఈరన్న స్వామి ఆలయానికి రావడం జరిగింది చిరంజీవి మరెన్నో పుట్టినరోజు లు జరుపుకోవాలని అలాగే ఆయన ఆయుఆరోగ్యాలతో ఉండాలని పూజలు చేయించడం జరిగింది ఈ వారం రోజులు పాటు జన్మదిన వేడుకలలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొదటిగా స్వామి వారి ఆలయంలో ఆయన పేరుపైన అర్చన చేయించడం జరిగిందన్నారు. ముందుగా ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాల్వా పూలమాలతో సత్కరించి ఆయనకు లడ్డు ప్రసాదాలు అందజేశారు. జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వహణ సభ్యులు కొండలు, నరసింహ,మంత్రాలయం నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, జనసేన పార్టీ మండల నాయకులు ఏసేపు, అబ్దుల్ ఖాదర్, హుసేని ,ఆలం భాష, రాంప్రసాద్, రామంజి, రాజు, దేవన్న, లక్ష్మన్న, రఘు, మైబోలి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రజల రక్షణ, భద్రతకై 24 గంటలు బాధ్యతాయుతంగా పని చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ. భారీ వర్షాల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తత.

సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ధి చేకూరుతుంది. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.దాదాపు 20 సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసిన ఫిర్యాదుదారులు.సమస్యలను విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు:

సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 20 మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పోలీసు వ్యవస్థ అని తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా వాగులు కల్వర్టులు వంతెనలు పొంగి ప్రవహిస్తున్న ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని కేటాయించి రాకపోకలను మూసివేయాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక

కార్యకలాపాలను జరుగుతున్న సమాచారం ఏదైనా మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా 8712659973 అనే నెంబర్ కి

సమాచారాన్ని అందించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదుదారులలో పోలీసు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగాదాలు పంచాయితీలు ఉన్నవాటికి చట్ట ప్రకారం ఉన్న నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో పరిష్కరించబడే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజలకు సరైన సమయంలో న్యాయాన్ని అందించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉదయం న్యూస్ వనపర్తి



జులై నెలలో 29 LOCలు239 CMRF చెక్కులువనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారుఆర్థిక స్తోమత లేక తాము మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నామని తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున వారి చికిత్సకు సరిపోయేంత LOC లను మంజూరు చేయించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జూలై నెల 30 రోజుల్లో రోజుకో LOC చొప్పున 29 LOCలను మంజూరు చేయించారు అదేవిధంగా జులై నెలలో రూ. 68 లక్షల 80 వేల విలువగల 239 CMRF చెక్కులను సైతం ఎమ్మెల్యే మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఆయన రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ. 5లక్షలు, ప్రస్తుతం మరో రూ.3 లక్షలు మొత్తం రూ. 8 లక్షల విలువగల LOC నీ %Mla% బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారుపార్టీలకతీతంగా తన, మన బేధం లేకుండా ఆపదలో ఉన్నానంటే ఆయన ఆలోచించకుండా అపన్న హస్తము అందిస్తూ వస్తున్నారుఈ విధంగా ఒక్కో నెలలో రోజుకు ఒకటి, రెండు LOC లను 300 నుంచి 400 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయిస్తూ నిరుపేదల ఆరోగ్యాభివృద్ధికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# కూటమి ప్రభుత్వ హామీల అమలుకు కృషి చేయండి.

-ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి యుటిఎఫ్ వినతి.

బద్వేలు ఉదయం ప్రతినిధి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. సోమవారం ఉదయం యుటిఎఫ్ నేతలు పులివెందులలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఆయన గృహంలో కలిసి విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. కూటమి పెద్దలు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారన్నారు. ప్రభుత్వం కొలువై ఏడాదికాలం దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిసారించలేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ఆరు నెలల్లోగా చెల్లిస్తామన్న ప్రభుత్వం కేవలం 6000 కోట్ల రూపాయల మాత్రమే చెల్లించిందన్నారు. ఇంకా 20వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు చెల్లింపులకు నోచుకోలేదన్నారు. 12వ పిఆర్సీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. తక్షణం పిఆర్సీ కమిషన్ నియమించేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని కోరారు. నాలుగు డిఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు పెరిగిన ధరలతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న పాలకులు ఆ వైపుగా ఆలోచనే చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ ను అమలు చేసి అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు ప్రమోషన్లను చేపట్టాలని, హై స్కూల్ ప్లస్ లను కొనసాగిస్తూ, వాటిలో ఖాళీగా ఉన్న పీజీటీ పోస్టులను తక్షణం భర్తీ చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో కొస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్ విధానం విద్యార్థులను పరీక్షించే విధంగా కాకుండా ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించే విధంగా ఉన్నాయని, కావున పాత పద్ధతిలోనే పరీక్షలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్లెట్ విధానం వల్ల ఉపాధ్యాయుల బోధనకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నదన్నారు. విద్యార్థుల స్థాయికి మించిన ప్రశ్నాపత్రము, పరీక్షల నిర్వహణ విధానం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ విద్యా రంగం గందరగోళంగా తయారైందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియాన్ని కొనసాగించాలని, పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అభీష్టం మేరకు మాధ్యమాన్ని ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలను నిర్వహించడంతోపాటు, మండల విద్యాశాఖ అధికారులకు బదిలీలను చేపట్టాలన్నారు. డిఇఓ పూల్ లో ఉన్న

భాషోపాధ్యాయులకు,

పీఈటీలకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. జీవో 302 ను పునరుద్ధరించి గతంలో ఉన్న విధంగానే జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు చేపట్టాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, కేజీబీవీ పాఠశాలల్లో పార్ట్ టైం పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది జీతాల చెల్లింపుకు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతున్నదని, ముఖ్యమంత్రి తో, విద్యాశాఖ మంత్రి తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.డి.దేవదత్తం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# బద్వేల్ నియోజకవర్గం కడప జిల్లాలో కొనసాగించాలని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు.

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా బద్వేల్ నియోజకవర్గం. కడప జిల్లాలో సోమవారం కొనసాగించాలని 13వ తేదీ పోరుమామిళ్ల పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద దాదాపు 2000 మందితో సంతకాల సేకరణ చేసి జిల్లా కలెక్టర్కి పంపియమని వినతి పత్రాన్ని సంతకాల సేకరణ చేసిన పత్రాలను. రెవిన్యూ డివిజన్ అధికారి వారికి ఇవ్వడం జరిగినది బద్వేల్ నియోజకవర్గం.కడప జిల్లాలోనే కొనసాగించాలని ముక్తకంఠంతో అన్ని రాజకీయ పార్టీ నాయకులు. దళిత సంఘాలు. మహిళా సంఘాలు. విద్యార్థి సంఘాలు. ప్రభుత్వ ఉద్యోగులు. ప్రైవేటు ఉద్యోగులు. కోరిక మేరకు బద్వేల్ నియోజకవర్గం ఎప్పటికీ కడప జిల్లలోనే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ వారికి. బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి. వినతి పత్రాలు పంపియడం జరిగినది. ఈ కార్యక్రమంలో. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. విశ్వవిందు పరిషత్ నాయకులు. ఉండేలా శ్రీనివాసులు రెడ్డి. మాల మహానాడు నియోజకవర్గ యువ నాయకులు. కడుగు బాబు. షేక్ ఫిరోజ్ ఖాన్ సిపిఐ ఏరియా కౌన్సిల్ మెంబర్

# తొలగించిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలి

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించిన వికలాంగులు.

తుగ్గలి:ఉదయం న్యూస్





: రాష్ట్ర ప్రభుత్వం వివిధ సర్వేల పేరిట తొలగించిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని వికలాంగులు ధర్నాను నిర్వహించారు. సోమవారం రోజున మండల పరిధిలోని గల వికలాంగులందరూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. 1998లో 70 రూపాయల నుండి ప్రారంభమైన వికలాంగుల పెన్షన్ ను వివిధ సర్వేల పేరిట నేడు తొలగించడం చాలా దారుణమని వారు తెలియజేశారు.కొన్ని డాక్టర్ల మరియు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వలన వికలాంగుల పెన్షన్లు తొలగించబడ్డాయని,దీనిని అధికారులు మరల పరిశీలించి లబ్ధిదారులకు వికలాంగులు పెన్షన్లు అందేలా చర్యలు చేపట్టాలని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీహరికు వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వికలాంగుల ధర్నాకు మద్దతుగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకురాలు ప్రసన్నకుమారి,రామాంజనేయులు, మండల పరిధిలోని గల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తం

ఉదయం న్యూస్ వనపర్తి



అమరచింత ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం, స్వాతివనపర్తి : శు క్రవారం రోజు అమరచింత ఎస్సైగా ఎం,స్వాతి పదవి బాధ్యతలు స్వీకరించారు.శు క్రవారం రోజు అమరచింత నూతన ఎస్సై స్వాతి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారుస్వాతి జోగులాంబ గద్వాల పోలీసు కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ అమరచింత కు బదిలీపై వచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

# భారీ వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలి.

మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్.

తుగ్గలి:ఉదయం న్యూస్:



మండల వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల పంటలు సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ తెలియజేశారు.సోమవారం రోజున వ్యవసాయ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నందు సాగుచేసిన పంటలు అధిక వర్షాలకు దెబ్బతినకుండా వ్యవసాయ అధికారుల సూచనలను రైతులు పాటించాలని ఆయన తెలియ జేశారు.పంటలు సాగుచేసిన పొలాలలోఎక్కడైనా నీరు నిల్వ ఉంటే,నీరు వెళ్ళిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలను వ్యవసాయ అధికారులను సంప్రదించి పాటించాలని ఆయన తెలియ జేశారు.వ్యవసాయ అధికారుల సూచనలు మరియు సలహాలైన మందుల వాడకం మరియు మందుల పిచికారి ద్వారా పంటలను దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని ఆయన రైతులకు తెలియజేశారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 3రోజులు జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా.?

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్






మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి కరీంనగర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు 3 రోజుల జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధించింది.రాజస్థాన్‌కు చెందిన నర్సిరామ్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి, సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి రవీందర్ రెడ్డి, నిందితుడు తెలంగాణ మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం నేరం చేసినట్లు నిర్ధారించారు.దీంతో నిందితుడికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. శిక్ష అమలు నిమిత్తం నిందితుడిని కరీంనగర్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కన్నుల పండుగల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

తుగ్గలి:ఉదయం న్యూస్:



మండల కేంద్రమైన తుగ్గలిలోని రామాలయం వీధి నందు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగల నిర్వహించారు.కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా ఉదయాన్నే పూజా మండపంలో శ్రీకృష్ణుని ప్రతిమలకు పూలతో చక్కగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలను నిర్వహించారు.అనంతరం భగవద్గీతను పఠనం చేస్తూ విలువైన సందేశాలను వారు భక్తులకు వివరించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. శ్రీకృష్ణుని దర్శనానికి విచ్చేసిన భక్తుల కొరకు ప్రబోధా సేవ సమితి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం నుండి శ్రీకృష్ణుడిని పల్లకిలో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగించారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీకృష్ణుని పల్లకి సేవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తుగ్గలి గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి సభ్యులు,చిన్నారులు నృత్య ప్రదర్శన చేస్తూ పలువురుని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు చంద్రశేఖర్, వెంకటేష్,చెన్నయ్య,నిరంజన్,ధను,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అలా కుదరదంటే డబ్బులు వెనక్కి ఇచ్చేయండి..

ఏపీ: వారందరికీ బ్యాడ్ న్యూస్.. డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పట్టాలు పొందిన తర్వాత అందులో ఇంటి నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం లబ్ధిదారులకు అడ్వాన్సులు కూడా అందించింది. అయితే అడ్వాన్స్ పొందిన తర్వాత కూడా కొంతమంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పనులు ప్రారంభించాలని.. కుదరకపోతే డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని నోటీసులు ఇస్తోంది. ఏపీలో ఇంటి నిర్మాణాల కోసం ఇళ్ల పట్టాలు పొంది.. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి అడ్వాన్సులు పొందిన లబ్ధిదారులకు అధికారులు షాక్ ఇస్తున్నారు. వీలైతే ఇంటి నిర్మాణం చేపట్టాలని.. లేకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ నగదు తిరిగి చెల్లించాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు ఇస్తున్నారు.



వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు ఇంటి నిర్మాణం కోసం పట్టాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన స్థలాలలో వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రజలకు ఒక్కో ఇంటికి రూ.10 వేలు నుంచి రూ.20 వేలు వరకూ అడ్వాన్స్ రూపంలో అందించారు. అయితే ప్రభుత్వం పట్టాలు అందించినచోట కొంతమంది ఇంటి నిర్మాణాలు చేపట్టలేదు. స్థలం నచ్చకో లేదా ప్రభుత్వ సాయం తక్కువగా ఉందనే కారణంతోనో తెలియదు కానీ.. కొన్నిచోట్ల ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టలేదు. మరోవైపు ప్రస్తుత ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీ సామాజికవర్గాల లబ్ధిదారులకు అదనపు సాయం రూపంలో రూ.50 వేలు చెల్లిస్తోంది. అలాగే ఎస్టీ సామాజికవర్గాల వారికి రూ.75 వేలు చొప్పున అందిస్తున్నారు. ఈ సాయం పొందిన తర్వాత కొంతమంది ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా.. మరికొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారిలో కదలిక తెచ్చేందుకు.. అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించాలని.. అలా వీలు కాకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ తిరిగి చెల్లించాలని నోటీసులు ఇస్తున్న పరిస్థితి.

వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించి.. ఆ తర్వాత వాటిని నిలిపివేసిన కుటుంబాలకు.. తిరిగి ఇల్లు కట్టుకునేందుకు ఏపీ ప్రభుత్వం అడ్వాన్సులు అందించింది. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అలాంటి వారికి అడ్వాన్సులు అందించారు. అయినప్పటికీ కొంతమంది పనులు ప్రారంభించకపోవటంతో ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నారు.

పేదలకు పక్కా ఇళ్లు ఉండాలనేది ప్రభుత్వం ఉద్దేశమన్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు.. అడ్వాన్సులు తీసుకున్న తర్వాత కూడా ఇంటి నిర్మాణాలు చేపట్టని వారికి నోటీసులు ఇస్తున్నామన్నారు. నోటీసులు అందజేసి పనులు చేపట్టాలని సూచిస్తున్నట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారులు చెప్తున్నారు. ఒక వేళ.. అప్పటికీ ఇంటి నిర్మాణానికి ముందుకు రాకపోతే అలాంటి వారి నుంచి అడ్వాన్స్ నగదు రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



## "ప్రజావాణి"లో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న 16 మంది భాదితులు

ఉదయం న్యూస్ వనపర్తి

భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 16 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు 06,భూ ఫిర్యాదులు 06, పరస్పర గొడవలు 04, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## అంగరంగ వైభవంగా పల్లకి మహోత్సవం

కౌతాళం ఉదయం న్యూస్:



ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన లక్ష్మి నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి మహోత్సవం అంగరంగ వైభవంగా పల్లకి మహోత్సవం దేవాలయ డిప్యూటీ కమిషనర్ వాణి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు అర్చకులు పోలీస్ సిబ్బంది నిర్వహించరు. పూజల అనంతరం స్వామివారికి తుంగభద్ర నది జలాలతో జలాభిషేకం కోసం కందుకూరు గ్రామానికి చేరుకున్నారు.. అక్కడ వేద పండితుల ఆధ్వర్యంలో తుంగభద్ర నదిలో అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు భక్తుల సమక్షంలో నిర్వహించరు. కందుకూరు నుండి తిప్పల దొడ్డి, కరణి, మల్లన హట్టి చిరుతపల్లి గ్రామాలలో పల్లకి ప్రవేశించి ఉరుకుంద గ్రామానికి సాయంత్రం 7గంటల సమయంలో. దేవాలయ అధికారులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భాజా భజంత్రీలతో మేళతాళలతో స్వాగతం పలికి ఊరేగింపుగా దారి పొడవునా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇక్కడ వేలాది మంది భక్తులు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం స్వామి వారు దేవాలయంలో ప్రవేశించి గాని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉరుకుంద నామస్మరణం మారుమ్రోగింది.. పల్లకి మహోత్సవానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయ అధికారులు మరియు సిబ్బంది సీఐ అశోక్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది సౌకర్యాలను కల్పించారు.



# ప్రమాణ స్వీకారం

ఉదయం న్యూస్

గడివేముల మండల ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ గా దేశం సత్య నారాయణ రెడ్డి గారి ప్రమాణ స్వీకారం మరియు సొసైటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్య%శీ% ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు పాల్గొన్నారుముందుగా మండల కేంద్రం లో ఎమ్మెల్యే గారిని క్రేన్ తో భారీ గజ మాలతో ఘన స్వాగతం పలికారు ,భారీ జనస%శీ%ద్రోహం తో సొసైటీ ఆఫీస్ వరకు ర్యాలీ గా బయదేరారు, అన%శీ%తరం నూతన సొసైటీ కార్యాలయం మరియు వ్యవసాయ గోడౌన్ ప్రారంభోత్సవం లను ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,నూతన సొసైటీ చైర్మన్ మరియు డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రసంగించారుఈ కార్యక్రమం లో రాష్ట విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ గారు, రాష్ట ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు గారు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## ఉచిత బస్సు పథకం.. బస్ ఎక్కే అవకాశమే లేదా..

ఏపీ: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమల్లోకి వచ్చింది. ఆగస్ట్ 15వ తేదీ సాయంత్రం నుంచి స్త్రీ శక్తి పథకం అమలవుతోంది. ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులు చూపించి ఐదు రకాల బస్సులలో మహిళలకు ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే ఉచిత బస్సు పథకానికి సంబంధించి సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఫ్రీ బస్ అయినప్పటికీ బస్ ఎక్కే అవకాశం కూడా ఇవ్వడం లేదంటూ పోస్ట్ వైరల్ అవుతోంది. దీనిపై ఏపీ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పందించింది.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. పంద్రాగస్టు రోజున సీఎం నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించారు. మహిళలకు జీరో ఫేర్ టికెట్ కూడా అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళలతో సంభాషిస్తూ.. స్త్రీ శక్తి పథకం అమలు గురించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇక ఆగస్ట్ 15వ తేదీ సాయంత్రం నుంచి ఏపీవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి వచ్చింది. అయితే మహిళలకు ఉచిత బస్సు పథకం – స్త్రీ శక్తి పథకం గురించి సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వస్తున్నాయి. ఫ్రీ అని చెప్పి..మహిళలకు బస్సులో ఎక్కే అవకాశం కూడా ఇవ్వడం లేదంటూ సోషల్ మీడియా లో పోస్టు వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం దీనిపై క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

"ఇదొక ఫేక్ ప్రచారం. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీ శక్తి గురించి అప్పుడే కొందరు కుట్రపూరిత ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ఫ్రీ అని చెప్పి బస్సు ఎక్కే అవకాశం ఇవ్వడం లేదంటూ ఒక వ్యక్తి పాత ఫోటోను మార్ఫింగ్ చేసి పోస్ట్ చేసాడు. నిజానికి అది జులై 25న జరిగిన ఒక కళాశాలకు సంబంధించిన ఇష్యూ. అప్పటి ఫోటోను వాడుతూ వీళ్ళు అసత్య ప్రచారం చేస్తున్నారు. కాబట్టి ఎవరూ ఇటువంటి ప్రచారాలను నమ్మొద్దు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సు అందుబాటులో ఉంటుంది. ఇటువంటి ఫేక్ ప్రచారాలు చేస్తున్న వారిపైనా.. ఈ పోస్టులను షేర్ చేస్తున్న వారిపైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది." అంటూ ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం ట్వీట్ చేసింది.

## బైక్ తరహాలో హెల్మెట్‌లు క్లీన్ చేయొచ్చు..

తూర్పు గోదావరి: జిల్లాకు చెందిన లక్కోజు భాస్కర్, దిలీప్ సోదరులు హెల్మెట్లను శుభ్రపరిచే యంత్రాన్ని రూపొందించారు. బైక్‌కు సర్వీసింగ్ చేసినా హెల్మెట్‌ను పట్టించుకోకపోవడంతో ఈ ఆలోచన వచ్చింది. 'ఫ్రెష్ పాడ్' పేరుతో రూపొందించిన ఈ యంత్రం కలెక్టర్ ప్రశంసలు పొందింది. దీని ద్వారా హెల్మెట్‌ను కేవలం ఐదు నిమిషాల్లో శుభ్రం చేయవచ్చు. త్వరలో హెచ్‌పీసీఎల్‌తో ఒప్పందం చేసుకోనున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. మనం సాధారణంగా బైక్‌కు వాటర్ సర్వీసింగ్, రెగ్యులర్ సర్వీసింగ్ చేయిస్తాము. హెల్మెట్‌ను మాత్రం పట్టించుకోము.. అయితే హెల్మెట్‌కు కూడా సర్వీసింగ్ అవసరమే. అందుకే బైక్‌ల హెల్మెట్‌ను శుభ్రం చేసే యంత్రం వచ్చేసింది. తూర్పు గోదావరి జిల్లా సావరం గ్రామానికి చెందిన లక్కోజు భాస్కర్, తన సోదరుడు దిలీప్‌తో కలిసి హెల్మెట్లను శుభ్రపరిచే యంత్రాన్ని తయారు చేశారు. బైక్‌కు సర్వీసింగ్ చేసినా.. హెల్మెట్‌ను పట్టించుకోకపోవడాన్ని గమనించారు. హెల్మెట్‌నూ శుద్ధి చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ 'ఫ్రెష్ పాడ్' పేరుతో యంత్రాన్ని రూపొందించారు. రాజమహేంద్రవరంలో జరిగిన సదస్సులో ఈ యంత్రం గురించి వివరించారు. కలెక్టర్ దీని పనితీరును మెచ్చుకున్నారు. ఒక్కో యంత్రం ధర రూ.2 లక్షలు. ఒక్క హెల్మెట్ శుభ్రం చేయడానికి రూ.12 ఖర్చువుతుంది. కలెక్టరేట్, కార్పొరేషన్ కార్యాలయాల వద్ద ఈ యంత్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ "ఫ్రెష్ పాడ్" సింగిల్ డోర్ ఫ్రిజ్ పరిమాణంలో ఉంటుంది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి డబ్బు చెల్లిస్తే, డోర్ తెరుచుకుంటుంది. లోపల హెల్మెట్ పెడితే, అది థర్మల్ స్టెరిలైజేషన్, డ్రై ఫాగ్ డిస్‌ఇన్‌ఫెక్షన్ చేస్తుంది. అలాగే డియోడరైజింగ్ కూడా చేస్తుంది. ఈ శుభ్రపరిచే ప్రక్రియకు 5 నిమిషాలు పడుతుంది. హెల్మెట్ శుభ్రంగా అయ్యాక డోర్ తెరుచుకుంటుంది. బైకర్లు వాడే జాకెట్స్, గ్లౌజ్, బెల్ట్, వాచ్‌లను కూడా ఇలాగే శుభ్రం చేసుకోవచ్చు.

## ఒంగోలు ఆర్ జెడి గా బాధ్యతలు స్వీకరించిన కస్తూరి.




శ్రీమతి కస్తూరి సమాచార శాఖ ఆర్జెడి జోన్ 3గా నేడు బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టు జాయింట్ డైరెక్టర్ శ్రీ సూర్యచంద్రరావు నుండి ఆమె నేడు బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు సమాచార శాఖ డిపిఆర్ఓ గా, అసిస్టెంట్ డైరెక్టర్గా, డిప్యూటీ డైరెక్టర్గా, మరియు జాయింట్ డైరెక్టర్గా 23 సంవత్సరాల పాటు వివిధ కార్యాలయాల్లో సేవలందించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఒకేసారి రెండు సినిమాలు రీ-రిలీజ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన 54వ పుట్టినరోజును సెప్టెంబర్ 2న జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా అభిమానుల కోసం ఆయన నటించిన రెండు చిత్రాలను రీరిలీజ్ చేస్తున్నారు. అయితే ఒకేరోజు రెండు సినిమాలు విడుదల చేయడం వల్ల వసూళ్లపై ప్రభావం చూపుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం దసరాకు విడుదల కానుంది. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి అప్డేట్స్ రానున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2న తన 54వ బర్త్ డేని సెలబ్రేట్ చేసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, డిప్యూటీ సీఎం హోదాలో ఆయన జరుపుకునే రెండో పుట్టినరోజు కావడంతో అభిమానులు ప్రత్యేకంగా భావిస్తున్నారు. గతంలో కంటే పెద్ద ఎత్తున సంబరాలు చేయడానికి ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు ఫ్యాన్స్ ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికి రీరిలీజులు ప్లాన్ చేస్తున్నారు.

స్టార్ హీరోల పుట్టినరోజులు వచ్చినప్పుడు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తుండటం టాలీవుడ్ లో ట్రెండ్ గా మారిపోయింది. ఇటీవల సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే స్పెషల్‌గా 'అతడు' చిత్రాన్ని మరోసారి థియేటర్లలో విడుదల చేస్తే, ప్రేక్షకుల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు దాని బీట్ చేయడానికి పవన్ కళ్యాణ్ అభిమానులు రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'తమ్ముడు' మూవీని రీ-రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. దాంతో పాటుగా మరో పవన్ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి రెడీ అయ్యారు.

పవన్ కళ్యాణ్ కెరీర్ చెప్పుకోదగ్గ సినిమాలలో 'జల్సా' ఒకటి. 2008లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాని రీ-రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. అంటే సెప్టెంబర్ 2వ తేదీన అభిమానులు డబుల్ ట్రీట్ అన్నమాట. కాకపోతే ఒకేరోజు రెండు సినిమాలను విడుదల చేయడం వల్ల దేనికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రావని ఓ వర్గం ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన ఏ మూవీ కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించలేదు. రూ.100 కోట్ల షేర్ లేని హీరో అంటూ యాంటీ ఫ్యాన్స్ మీడియాలో నిత్యం ట్రోలింగ్ చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఎన్నో హోప్స్ పెట్టుకున్న 'హరి హర వీరమల్లు' సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ డిజాస్టర్ గా మారింది. నిర్మాతకు తీవ్ర నష్టాలు మిగిల్చిందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో మూవీపై బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు పవర్ స్టార్ అభిమానులు. సుజిత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న సినిమా ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. దసరాకి విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇంకో పక్క హరీశ్ శంకర్ డైరెక్షన్ లో 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా పూర్తి చేశారు. పవన్ బర్త్ డేకి ఈ రెండు సినిమాల నుంచి అప్డేట్స్ రాబోతున్నాయి.


# తంబీలకు మళ్లీ నిరాశ తప్పదా!

తమిళ సినీ ప్రేక్షకులకు రూ.వెయ్యి కోట్ల సినిమా అన్నది కలగానే మిగిలిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈసారి 'కూలీ'తో తమ ఆశలు నెరవేరుతాయని వాళ్లంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ చిత్రానికి తొలిరోజే మిక్స్‌డ్ టాక్ రావడంతో రూ.వెయ్యి కోట్లు రాబట్టగలదా అన్నది ఆసక్తికరంగా మారింది. రజనీకాంత్ స్వాగ్, లోకేష్ కనగరాజ్ క్రేజ్‌తో కలెక్షన్లు బాగానే వచ్చేలా కనిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో సినీ ఇండస్ట్రీలో పాన్ ఇండియా ట్రెండ్ ఊపందుకుంది. ఓ సినిమా తీసి దాన్ని నాలుగైదు ఇతర భాషల్లో డబ్ చేసేసి పాన్ ఇండియా మూవీ అంటూ రిలీజ్ చేయడం అలవాటుగా మారిపోయింది. అయితే స్టోరీ యునిక్‌గా ఉంటే ప్రేక్షకులు వాటిని ఆదరిస్తున్నారు. ఇందులో కొన్ని చిత్రాలు రూ.వెయ్యి కోట్ల కలెక్షన్లు కూడా రాబట్టాయి. తెలుగు నుంచి బాహుబలి 2, కల్కి 2898ఏడీ, పుష్ప 2 చిత్రాలు



రూ.వెయ్యి కోట్ల లిస్టులో ఉన్నాయి. ఇక కన్నడ నుంచి 'కేజీఎఫ్ 2' ఆ ఘటన సాధించింది. బాలీవుడ్ నుంచి 'దంగల్', పఠాన్, జవాన్ చిత్రాలు కూడా రూ.1000 కోట్ల కలెక్షన్స్ జాబితాలో చోటు సంపాదించాయి. అయితే ఇండియాలోనే బిగ్గెస్ట్ ఫిల్మ్ ఇండస్ట్రీల్లో ఒకటైన కోలీవుడ్‌కి మాత్రం ఇప్పటివరకు ఆ కల నెరవేరలేదు. తమిళ చిత్ర పరిశ్రమలో స్టార్లకు కొదువలేదు. రజినీకాంత్, కమల్ హాసన్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ హీరోలకు కోట్లాది మంది అభిమానులున్నా ఇప్పటివరకు ఏ తమిళ సినిమా రూ.1000 కోట్ల ఘనతను సాధించలేకపోయింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తాజాగా వచ్చిన ' కూలీ ' సినిమా ఆ కోరిక నెరవేరుస్తుందని వాళ్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 'కూలీ' మూవీ కచ్చితంగా రూ.వెయ్యి కోట్ల కలెక్షన్స్ దాటుతుందని మేకర్స్ కూడా ఊదరగొట్టారు. మరి తమిళ తంబీల ఎదురుచూపులకు ఫలితం దక్కిందా.. లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# ఎన్నెన్నో వినిపిస్తున్నాయ్



అగ్ర కథానాయిక సమంత ఒకప్పటిలా మళ్లీ తెరపై మెరిసేందుకు సన్నద్ధం అవుతోందా? ఆమెని దృష్టిలో ఉంచుకుని దర్శకులు పాత్రల్ని సిద్ధం చేస్తున్నారా? నిజమే అనే సంకేతాలు ఇస్తున్నాయి తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమ వర్గాలు. కొన్నాళ్లుగా ఆమెకు సంబంధించి రెండు పరిశ్రమల్లోనూ రోజుకొక కొత్త కబురు వినిపిస్తోంది. తన సొంత నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' సినిమాని ఇప్పటికే ప్రకటించిన సమంత... ఇతర సినిమాలపై కూడా దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది. కథానాయికగా ఆమె పూర్తి స్థాయి సినిమా చేయక చాలా కాలమైంది. 'ఖుషి' తర్వాత ఆమె ఇటీవల 'శుభం'లో ఓ చిన్న అతిథి పాత్రలో మెరిశారంతే. పలువురు అగ్ర కథానాయకుల సినిమాల విషయంలో ఆమె పేరు వినిపించినా, ఏదీ కార్యరూపం దాల్చలేదు.

అయితే తాజాగా రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా విషయంలో ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. ఇందులోని ఓ ప్రత్యేక గీతం కోసం సమంతని సంప్రదించారని సమాచారం. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా...' పాట చేశాక, మళ్లీ ఆమె ప్రత్యేక గీతం చేయలేదు. 'పెద్ది'లో ఆమె సందడి చేసే అవకాశాలున్నాయని సమాచారం. అలాగే తమిళం నుంచి కూడా ఓ కొత్త కబురు వినిపిస్తోంది. అక్కడ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న 'ఖైదీ 2' సినిమాలో సమంత నటించే అవకాశాలున్నట్టు ప్రచారం సాగుతోంది. 'ఖైదీ' సినిమాలో కథానాయికలెవ్వరూ ఉండరు. కానీ 'ఖైదీ2'లో ఓ నాయికని పరిచయం చేయాలనే ఆలోచనలో లోకేశ్ ఉన్నట్టు సమాచారం.



# చిచ్చుపెట్టిన పరమ సుందరి

'టాప్ హీరో' ఎవరనేది నిర్ణయించడానికి, వారు సాధించిన విజయాలు, బాక్సాఫీస్ లెక్కలను ప్రామాణికంగా తీసుకుంటుంటారు మన సినీ అభిమానులు. అయితే వాటన్నిటితో సంబంధం లేకుండా ప్రతీ భాషలో ఒకరిద్దరు హీరోలను రికార్డులకు అతీతంగా లెజెండరీ నటులుగా గౌరవించుకుం టారు. టాలీవుడ్ కి మెగాస్టార్ చిరంజీవి, కోలీవుడ్ లో సూపర్ స్టార్ రజనీకాంత్, మాలీవుడ్ లో మోహన్ లాల్ మమ్ముట్టి.. ఇలా ప్రతీ ఇండస్ట్రీలో దిగ్గజ నటులు ఉన్నారు. ఆయా ఇండస్ట్రీల పేర్లు వచ్చినప్పుడు ఎవరైనా ఆ హీరోల పేర్లే ప్రస్తావిస్తుంటారు. కానీ ఇటీవల వచ్చిన 'పరమ సుందరి' ట్రైలర్ లో తెలుగు నుంచి చిరుని కాకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని పాపులర్ హీరోగా పేర్కొనడం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.

సిద్ధార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ హీరో హీరోయిన్లుగా నటించిన రొమాంటిక్ కామెడీ డ్రామా 'పరమ సుందరి'. తుషార్ జేలోటా దర్శకత్వం వహించిన ఈ హిందీ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర బృందం ట్రైలర్ ను లాంచ్ చేసింది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలు – భాషలు – అక్కడ పాపులర్ హీరోల పేర్లను జాన్వీతో చెప్పించారు. కేరళ నుంచి మోహన్ లాల్, తమిళనాడులో రజనీకాంత్, కర్ణాటకలో యష్ పేరు చెబుతూ.. ఆంధ్రా నుంచి



మాత్రం అల్లు అర్జున్ పేరు చెప్పి 'పుష్ప' సినిమాలో తగ్గేదేలే సిగ్నేచర్ మేనరిజమ్ కూడా చేయించారు. సరిగ్గా ఇక్కడే రచ్చ మొదలైంది.

తెలుగులో అల్లు అర్జున్ ఒక్కడే తోపు అన్నట్టు 'పరమ సుందరి' ట్రైలర్లో చూపించారని మిగతా హీరోల అభిమానులు మండిపడుతున్నారు. చిరంజీవి, నాగార్జున లాంటి సీనియర్ హీరోలు ఉండగా.. బన్నీ పేరు చెప్పడం సరికాదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. 'బాహుబలి' సినిమాలతో అల్లు అర్జున్ కంటే ముందు ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడని రెబల్ స్టార్, దాన్ని నిలబెట్టుకుంటూ వరుస హిట్స్ కొడుతున్నాడని డార్లింగ్ ఫ్యాన్స్ రెచ్చిపోతున్నారు. మా హీరో క్రేజ్ సంగతి దేశం మొత్తం తెలుసంటూ పవన్ కళ్యాణ్ అభిమానులు మధ్యలో ఎంటర్ అవుతున్నారు.



# హిట్టు కొట్టాలంటే?

ఎన్టీఆర్– హృతిక్ రోషన్ కాంబినేషన్లో రూపొందిన వార్ 2 చిత్రానికి సంబంధించి తెలుగులో రూ.87.5కోట్ల బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.88 కోట్ల నెట్ కలెక్ట్ చేయాల్సి ఉంటుంది. హృతిక్ రోషన్‌కి తెలుగులో పెద్దగా మార్కెట్ లేకపోవడంతో భారం మొత్తం ఎన్టీఆర్ మీదే భారం పడనుంది. ఈ వీకెండ్ వరకు ప్రీ బుకింగ్స్ బాగానే ఉండటంతో కలెక్షన్లు గట్టిగానే వచ్చేలా కనిపిస్తున్నాయి. ఈలోగా బ్రేక్ అయిపోతే సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోవచ్చని నాగవంశీ ప్లాన్ అనుకుంటున్నాడట.

యంగ్ టైగర్ ఎన్టీఆర్ , హృతిక్ రోషన్ కాంబినేషన్లో తెరకెక్కిన ' వార్ 2 ' గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. బాలీవుడ్ బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై సినిమాటిక్ యూనివర్స్ నుండి వచ్చిన ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ నటిస్తున్న తొలి బాలీవుడ్ సినిమా కావడంతో దీనిపై ఫ్యాన్స్ భారీ అంచనాలే పెట్టుకున్నారు. అయితే అంచనాలకి తగినట్లే సినిమా అద్భుతంగా ఉందని చూసినవాళ్లు చెబుతున్నారు. అయితే ఇందు కథ పెద్దగా ఏమీ లేదని, కేవలం యాక్షన్ సీక్వెన్స్‌గా ప్రాధాన్యత ఇచ్చారని మరికొందరు అంటున్నారు. ఎన్టీఆర్ రోల్ సైడ్ క్యారెక్టర్‌లా ఉందని, హృతిక్ రోషన్ పూర్తిగా డామినేట్ చేసేవాడని చెబుతున్నారు. మొత్తానికి ఊహించినంతగా అయితే మూవీ లేదని టాక్ వినిపిస్తోంది.

మొన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగవంశీ మాట్లాడుతూ.. 'వార్ 2' చిత్రాన్ని హిట్ చేయాల్సిన బాధ్యత ఎన్టీఆర్ అభిమానులదేనని, ఫస్ట్ డే హిందీ కంటే తెలుగులో ఒక్క రూపాయి అయినా ఎక్కువ రావాలని పిలుపునిచ్చారు. అంతేకాదు 'దేవర' ఫస్ట్ డే కలెక్షన్లని దాటేయాలని అన్నారు. దీంతో నాగవంశీ కామెంట్లపై కొందరు విమర్శలు గుప్పించారు.


'వార్ 2' చిత్రానికి తెలుగులో రూ.87.5 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. నైజాంలో రూ.30కోట్లు, సీడెడ్ రూ.18 కోట్లు, ఉత్తరాంధ్ర రూ.10 కోట్లు, ఈస్ట్ రూ.3కోట్లు, వెస్ట్ రూ.3 కోట్లు, గుంటూరు రూ.3.5కోట్ల, కృష్ణా రూ.4 కోట్లు, నెల్లూరు రూ.3 కోట్లు, రెస్టాఫ్ ఇండియా రూ. 4 కోట్లు, ఓవర్సీస్ రూ.4 కోట్ల బిజినెస్ జరిగింది. దీంతో ఈ మూవీ బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.88 కోట్ల నెట్ వసూలు చేయాల్సి ఉంది. అయితే ఈ చిత్రానికి వచ్చిన టాక్‌తో ఇంత మొత్తంలో బ్రేక్ ఈవెన్ సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంత ఎన్టీఆర్ నటించింది అయినా 'వార్ 2' బాలీవుడ్ మూవీగానే మన ప్రేక్షకులు చూస్తున్నారు. పైగా టాక్ కూడా మరీ సూపర్‌హిట్ రేంజులో రాలేదని అంటున్నారు.

# మగాడిలా ఉంది...



సీతా మహాలక్ష్మిగా గుర్తింపు పొందిన మృణాల్ ఠాకూర్ గతంలో హీరోయిన్ బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకప్పుడు బిపాసా కంటే తానే అందంగా ఉంటానని మృణాల్ చేసిన కామెంట్స్‌పై బిపాసా తాజాగా పరోక్షంగా స్పందించారు. మహిళలు దృఢంగా ఉండాలంటూ ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా రోనాల్డోతో ఉన్న వీడియోను షేర్ చేస్తూ తన స్థాయిని చాటిచెప్పారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మృణాల్ ఠాకూర్ క్రేజీ ఆఫర్స్ అందుకోక ముందు గతంలో బిపాసా బసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా చిట్ చాట్ లో మృణాల్ మాట్లాడుతూ తాను బిపాసా కంటే చాలా బెటర్ గా ఉంటానని అన్నారు. "ఎవరైనా కండలు తిరిగిన పురుషుడిలా కనిపించే అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని అనుకుంటారా?. వెళ్లి బిపాసా బసుని మ్యారేజ్ చేసుకో. బిపాసా కంటే నేనే చాలా అందంగా ఉంటాను" అని మృణాల్ కామెంట్స్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. దీనిపై పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా రియాక్ట్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో బిపాసా సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. బిపాసా మహిళలను ఉద్దేశిస్తూ బిపాసా బసు ఇన్స్టాగ్రామ్ లో ఓ కొటేషన్ పెట్టారు. "బలమైన స్త్రీలు ఎప్పుడూ ఒకరినొకరు మద్దతుగా నిలవాలి. అందమైన మహిళలూ కండలు పెంచండి.. ఎందుకంటే మహిళలంతా ఎంతో బలంగా, దృఢంగా ఉండాలి. కండరాలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి సహాయ పడతాయి. అమ్మాయిలు బలంగా కనిపించకూడదు లేదా శారీరకంగా బలంగా ఉండకూడదు అనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రండి" అని బిపాసా స్టోరీలో పేర్కొన్నారు. దీనికి 'మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి' అని క్యాప్షన్ పెట్టారు. కండలు గురించి మృణాల్ ఠాకూర్ కామెంట్స్ చేసిన వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో, దానికి కౌంటర్ గానే బిపాసా బసు ఈ పోస్ట్ పెట్టినట్లుగా నెటిజన్లు భావిస్తున్నారు. అలానే ఫోర్చుగీసు ఫేమస్ ఫుట్ బాల ప్లేయర్ క్రిస్టియానో రోనాల్డోతో కలిసి ఉన్న ఓ వీడియోని కూడా బిపాసా సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# 1000 శాతానికి పైగా లాభం



"ఇందుగలడు అందులేడని సందేహం వలదు.. ఎందెందు వెదికి చూచినా.. అందందే గలడు".. అని భక్త ప్రహ్లాదుడు తన స్వామి నరసింహ గురించి.. తండ్రి హిరణ్యకశిపుడికి చెబుతాడు. ప్రహ్లాద చెప్పినట్లే సినిమా థియేటర్లలోనూ కొలువై.. నరసింహ స్వామి ప్రభంజనం సృష్టించాడు. 'మహావతార్ నరసింహ' సినిమా పుణ్యమా అని థియేటర్లన్నీ నరసింహస్వామి ఆలయాలుగా మారిపోగా.. ప్రేక్షకులంతా తీర్థక్షేత్రానికి వెళ్లినట్లు చెప్పులు బయట విడిచి.. హాలులో కీర్తనలు, భజనలతో హోరెత్తించారు. ఈ మధ్య ఈ సినిమా సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. మొట్టమొదటిసారి రూ. 200 కోట్లకు పైగా వసూలు చేసిన భారతీయ యానిమేటెడ్ మూవీగా రికార్డు క్రియేట్ చేసింది. పెట్టిన బడ్జెట్‌కు 1000 శాతానికి పైగా రిటర్న్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ కలెక్ట్ చేసి డివైన్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. బాహుబలి సినిమా ఇండియన్ సినిమాను మరో ఎత్తుకు తీసుకెళ్లగా.. ఇప్పుడు మహావతార్ నరసింహ సినిమా ఇచ్చిన విజయం ఇండియన్ యానిమేషన్ ముఖచిత్రాన్ని మార్చేయనుంది. 'ది లయన్ కింగ్' లాంటి విదేశీ చిత్రాల హవా నడుస్తున్న వేళ ఇండియన్ మైథాలజీతో తెరకెక్కించిన ఈ సినిమా ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఇచ్చింది. ఇంతటి విజయాన్ని నమోదు చేసిన 'మహావతార్ నరసింహ'ను తీసింది.. ఏ ప్రముఖ స్టూడియోనో, ఏ పేరున్న నిర్మాతో కాదు. యానిమేషన్, స్టోరీ టెల్లింగ్‌పై అమితమైన ఆసక్తి ఉన్న కొంత మంది మాత్రమే. అది కూడా ఒక చిన్న స్టూడియోలో. ఈ సినిమా కోసం దర్శకుడు అశ్విన్ కుమార్ తన బృందంతో దాదాపు ఐదేళ్లు కష్టపడ్డారు. మొదట్లో ఈ సినిమా గురించి ఎవరికీ చెప్పినా.. నో అనే సమాధానమే వచ్చింది. లాభం లేదని తామే స్వయంగా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. చిత్ర బృందం తమ సేవింగ్స్ అన్నీ దీనిపైనే ఖర్చు చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,